Regd. No.
H NL. 18
సంపుటి: 55
సంచిక: 48

# జమీన్‌రైతు

30-11-84
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

# భస్మాసురుడైన రామారావు!

కావలసినట్లు ఎన్నికలు అవసరమై ప్రభుత్వం సూచించినవిధంగా మార్చి 8 తేదీవరకుండా జనవరి ఆఖరునగాని, ఫిబ్రవరి మొదటివారంలోగాని జరుగుతాయని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. ఎన్నికలు మార్చి 8 తేదీన

**హైదరాబాదు లేఖ**

జారీచేయవచ్చునని కూడా తెలిసింది.

అసెంబ్లీని రద్దుచేసి, అందరినీ గెలిచి రాజీవ్‌గాంధీ తిరిగి ప్రధానికాగానే ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రమాదమున్నందువల్ల అప్పుడు రద్దుచేసి ఎన్నికలకు అవకాశం కల్పించుకోవడం మంచి దన్నవని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

అసెంబ్లీ రద్దు అధికారపార్టీలో ఎంత



తుఫానులో 48 నిండు ప్రాణాలు, ఇళ్లు వాకిళ్లు జలార్పణం కాగా శిథిల రూపంలోవున్న తాగేడు గ్రామం

సమయంలోని పరిపూర్తి కాబట్టారు. పార్లమెంటు ఎన్నికల నామినేషన్ ప్రారంభం అయినందువల్ల ఇకగద్దుతుందని భావించిన చాలామంది శాసనసభ్యులు తమ నియోజకవర్గాలకు వెళ్లారు. ఆ పరిస్థితి చూసి అదరాబాదరా ఉదయం 7.30 కి మంత్రివర్గ సమావేశం జరిపి 9 గంటల వరకల్లా గవర్నర్‌కు సిఫార్సుచేశారు. వత్తిడిలో ఊహాగానాలుచూసి తరుకుల వడుగుల మీద నగరానికివచ్చి అసలు సంగతిమీద తెలుసుకానేలోపున రద్దు జరిగిపోగా తెల్లబోవడం శాసనసభ్యుల వంతయ్యింది.

శాసనసభ్యులెంతగా వ్యతిరేకత చూపినప్పటికి ముఖ్యమంత్రి రద్దుకు సాహసించడం మిత్రపక్షాల మద్దతువల్లనే అని చెప్పవచ్చు. వెంటనే ఎన్నికలు జరిగితే కాంగ్రెస్(ఐ) ఓడిపోయి తమకు ఎంతో కొంత లాభమేకన్న నష్టం జరిగదని పీళ్ళు భావించడమే అందుకు కారణం. అయితే రద్దును సమర్థించిన ప్రతిపక్షనాయకులు ఎన్నికలను పార్లమెంటు ఎన్నికలతోపాటే జరిపించాలని కోరారు. కాని ముఖ్యమంత్రి మిత్రపక్షంవారిని విస్మయంలోముంచి మార్చి 8తేదీన ఎన్నికలకు సిఫార్సుచేశారు. మార్చి8తేదివరకు ఎన్నికలను వాయిదా వేస్తే ఇందిరా గాంధీ హత్యవల్ల తగ్గిన ప్రజలు తెలుగుదేశాన్ని గెలిపిస్తారని అనుకున్నట్లు ప్రభుత్వంలో రామారావుకు అత్యంత నమ్మకస్తుడు అయిన ఒక మంత్రి ఈ విలేఖరిచెవిలో రహస్యంఅని

—కొనసాగింపు 7 వ పేజీలో



## చవాన్ ఇకలేడు!

వై. బి. చవాన్ కన్నుమూశారు మూత్రపిండాలకు సంబంధించినవ్యాధితో 23 తేది హాస్పటల్లో చేర్చాకటః 25 తేది రాత్రి మృత్యువు మింగుకొచ్చింది. ఆయన వయస్సు 71.

దాదాపు యాభయ్యేళ్ల రాజకీయజీవితం ఆయనది. మహారాష్ట్రకు మకుటంలేని రాజా అనిపించుకున్నారు. 1962 లో కేంద్రంలో మంత్రి కావడంతో జాతీయ స్థాయికి ఎదిగారు.

ఏ నాటికైనా ప్రధాని కావగలవాడనే పేరుతెచ్చుకున్నా దేశాయి,కాలకరోయారు 1979 లో చరణ్‌సింగ్ మంత్రిమండల రాజ్యంలో ఉపప్రధానిఅయ్యారు. తర్వాత 1981 లో తిరిగి కాంగ్రెస్ ఐలో చేరినా మంత్రిపదవి యోగంమాత్రంకల్గలేదు.

పరిపాలనాదక్షుడని, వివాదాతీతుడని నెమ్మదస్తుడని, చవాన్‌కు పేరు.

జరపాలన్న మంత్రివర్గం సిఫార్సు ఎన్నికల కమిషనుకు చేరింది. అయితే ఎన్నికలు ఎప్పుడు జరపాలి అనే విషయంలో తుదినిర్ణయం తనదేనని కమిషను ప్రకటించింది., ఎన్నికలను ఎందుకని మార్చి 8 తేదిన నిర్వహించాలో కారణాలు తెలపాలని కమిషను రాష్ట్రప్రభుత్వాన్ని అడిగింది. రాష్ట్రప్రభుత్వం అవిచేయగానే కమిషను ఒక నిర్ణయానికి వస్తుందని తెలిపింది. తాజావార్త ప్రకారం అసెంబ్లీ రద్దు

> **అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 2 ?**
>
> శాసనసభ ఎన్నికలు ఫిబ్రవరి 2తేది జరుగుతాయని ధృవపడని విశ్వసనీయమైన వార్త.

అయినందువల్ల 294 నియోజకవర్గాలకు తిరిగి ఎన్నికలు జరపడానికి గవర్నర్ ఒక నోటిఫికేషన్ జారీచేయవలసి వుంటుందని ఆ నోటిఫికేషన్ జారీచేసిన 30 రోజులలోగా ఎన్నికలు జరుగుతాయని తెలుస్తున్నది. ఈ నోటిఫికేషన్ బహుశా డిసెంబర్ 28, 29 తేదులలో

ఆశ్చర్యపరుస్తూ ఎంతో వ్యవధియిచ్చి ఎన్నికలను మార్చి 8 తేది జరపాలని మంత్రివర్గం సిఫారసుచేయగా అంతకు ముందే ఎన్నికలు జరిపించి రామారావు ఎత్తును చిత్తుచేయడానికి పన్నాహాలు జరుగుతున్నాయి. అధికారానికి వచ్చిన రెండేళ్లలో ప్రతిది రద్దుచేసి చివరకు అసెంబ్లీనే రద్దుచేసి భస్మాసురుడిలా రామారావు తననెత్తిమీద తానే చేయిపెట్టుకున్నాడని రాజకీయ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు; సెప్టెంబరు 16తేదిన అధికారానికి వచ్చినవెంటనే అసెంబ్లీని రద్దుచేసి వుంటేఎంతో పేరుప్రతిష్ఠలువచ్చి వుండేవని, అలాకాకుండా ఎంతోమందికి మంత్రిపదవులు, కార్పొరేషన్ అధ్యక్ష పదవులు ఇచ్చి ఎవరికీ సంతృప్తి పరచలేని పరిస్థితిలో తప్పనిసరిగా అసెంబ్లీని రద్దుచేయడంతో ఎంతో అపఖ్యాతి వచ్చిందని ఇటు తెలుగుదేశం పార్టీవర్గాలవారు, అటు రామారావును సమర్థిస్తున్న మిత్రపక్షంవారు వాపోతున్నారు. ప్రత్యేకించి ఇందిరాప్రభంజనం తాకిడికి భయపడి అసెంబ్లీనిరద్దుచేశారని వచ్చినఅపవాదుకు తెలుగుదేశం పార్టీవారు సమాధానంచెప్పలేకపోతున్నారు. అయితే ముఖ్యమంత్రికి ఎప్పటికైనా ఈపరిస్థితిశెప్పించేదికాదని పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ)

గానో వ్యతిరేకత ఉన్నప్పటికి ముఖ్యమంత్రి రద్దుచేయబోవని చివరివరకు అంతరిని నమ్మించి, అందులో సీనియర్ మంత్రి శ్రీనివాసులరెడ్డి రాజధానిలో లేని



# తుఫాన్ నష్టం ఊహకే అందడం లేదు!

ఈ తుఫాను కారణంగా ఈ ప్రకృతి వైపరీత్యం నెల్లూరు జిల్లాకు కలిగిన కష్టనష్టాలెన్ని, వాటి పరిమాణం ఎంత, ప్రజాజీవితంపైన, జిల్లా ఆర్థిక వ్యవస్థపైన దాని ప్రభావం ఏమాత్రం అన్నది అంతదాకా అవగాహనకే రావడంలేదు. అంచనాలు వేస్తున్నారు: లెక్కలు తీస్తున్నారు. ఇవా అవి వ్యవస్థీకృతం దురదృష్టవశాత్తు ప్రతిఫలించలేకపోతున్నాయి. ఎవరూ ఊహించనంత, ఊహకందనంత నష్టం వాటిల్లింది. ప్రాణనష్టం, పశునష్టం, పంటనష్టం. ఒకటేమిటి; జిల్లా మొత్తం కష్టనష్టాల ఊబిలో కుక్కకుంటిగా మునిగిపోయింది. నెల్లూరులో వున్నవారికైతే అర్థంకాలేదు గానీ, అటు మాల్యాద్రిపేట, వాయుదుపేట, వాకాడు తీరాలపై ప్రకృతి విలయంగానే నగ్నతాండవం; సముద్రం విలయాన్నే చేయివరగంతాలవాగై బసవ గొల్లింది అనిపించింది, ఆ మూడురోజుల కాలు ఎంతగా కకావికలై పోతూయున్నది ఎంతగా కరగని కడలిలో తలమునకలై పోతూయున్నది ఇప్పటికీ కాదుగదా. ఎప్పటికీ అంచనాకు అందకపోవచ్చునేమో।

అందుకు: ఒక్కమాటలో చెప్పాలంటే, ఈ తుఫాన్ తాకిడితో జిల్లా చచ్చి బతికింది: మృతప్రాయమైంది; శవ కారంగా మిగిలింది. 1927 నాటి పెద్ద గాలివానను గుర్తుకు తెచ్చిన ఈనాటి ఇంతగా చెప్పుకోలేదు; కానీ ఈ గాలివాన దాని తలదన్నిందనే చెప్పవచ్చు. అంతటి విపత్తు జిల్లాకు ఇదివరకు కలగలేదు। ఇకముందు కలగకూడదు.

మొత్తం జిల్లాలో 1092 గ్రామాలకు గాను 844 గ్రామాలు, 7784 చదరపు మైళ్ళు తుఫాను తీవ్రతలో విలవిల లాడిపోయాయని అధికారుల అంచనా ఐతే ఇందులో అన్నీ తీవ్రంగా దారిద్ర్య

---

977 చెరువులు తెగాయి–

వెయ్యి భవనాలు కూలాయి

లక్ష 14 వేల ఎకరాలలో

పంటలు దెబ్బ తిన్నాయి!

పంటనష్టం

దాదాపు పదహారు కోట్లు

రైతుకు కల్గిన నష్టాన్ని

పేదకు కల్గిన నష్టాన్ని

ఖరీదుకట్టే

షరాబులేదు!

---

గురిఅయినవికావు. సముద్రతీర ప్రాంతాలకు తగిలినంత దెబ్బ కలిగినంత నష్టం ఇతరవాటికాలేదు కదా। కాబట్టి అందులో దాదాపు సగంగ్రామాలను మాత్రం తుఫాను తీవ్రతకు గురియైన ప్రాంతాలుగా మనం పరిగణించవచ్చు

మొత్తం జిల్లా జనాభా 20 లక్షల 6 వేలు కాగా, అందులో తుఫాను బాధిత జనాభా 13 లక్షలా 20 వేలట. అంటే హెచ్చుతక్కువ మూడింట రెండువంతు లన్నమాట. జన పశునష్టాలకు సంబంధించిన సమాచారం ఇంకా అందుతూనే వుంది; రోజురోజుకు సంఖ్య పెరుగుతూనే వుంది. కాబట్టి అవి అటుంచి ఇతరనష్టాలలోకి పోతే–

చెరువులు– మొత్తం 997 తెగిపోయాయి, అందులో పి. డబ్ల్యు. డి. చెరువులు 317 కాగా, పంచాయితీరాజ్ శాఖవి 680.

భవనాలు– రోడ్లు. భవనాల శాఖవి 148; స్కూలు భవనాలు వగైరా పంచాయితీరాజ్ శాఖ భవనాలు 780, ఇతర మంచి నీటి పథకాలు. చేతిపంపులు వగైరాలు 4500 దాకా చెడిపోయాయట.

రోడ్లు– ఆర్. అండ్. బి. శాఖవి 128; పంచాయితీలలో జి. వ. ను చెందినవి 748 కిలోమీటర్లు, పంచాయితీ సమితులవి 812 కిలోమీటర్ల రోడ్లు, దెబ్బతిన్నాయి.

---

## వికృత ప్రకృతి

'రసిక్'

ఏమి కొరనోము నోచెనో ఏమొగాని
పాపమీ మన నెల్లూరు శేవశేవ
ప్రకృతి వైపరీత్యాల ప్రభ్రష్టమగుచు
కష్ట పడుచుండె కల్యాణ కష్టమగుచు

"ఇదె నవంబరు వచ్చె, ఇంకేమి కలదో?
ఇంగాగాభాత మంతుండి ఎవులు దేరి
ప్రళయమెయ్యది మనపైన వచ్చి పడునో?"
అనుచు వణుకుచు నుందురు
మనుజులిచట.

ఏమి పాతికేండ్లో, పైళ్లోను లేమొగాని
తీరవాసుల బ్రతుకులాగరిపోవు.
చెట్లుకూలును, కాడు బీకట్లు గ్రమ్ము
ఊరు లేరులు వరదలో నొక్కటగును.

మంచి వివ్యమ్ము కాను పండించి ఇచ్చు
మండలమ్మునకిదె, అయ్యమంగళమ్ములు
మొన్న మొన్ననే కరువుతో మొత్తుకొన్న
సీమనే ముట్టుముట్టుగా చెడుతుఫాను।

ఎన్ని వేలకుటుంబాలు తిన్నమగునో।
ఎన్ని అనువులిరుగునో హరీమటంచు।
అరిగిపోయెడు వష్టమ్ము వంద్రమంత
వరితువులిడు వరిహారమ్ము వచ్చెడంత

గ్రీష్మ వల్లరి మండించు భీష్మముగను
వర్షకాలమ్ము జారదీభత్సమిట్లు
పాలకుల పాలితుల ఏతిరావ్యాలగునట్లు
కాలమింతేమొ ప్రకృతి వికారమిందు?!

---

మునిసిపాలిటీలకు సంబంధించి 66 భవనాలు, 220 రోడ్లు తుఫాను తాకిడికి గురయ్యాయి.

పట్టుమని పదుమవర్షం కురిసినా పుట్టుక్కున ఆరిపోయే కరెంటు దీపాలు మరి ఇంత భయానకవాతావరణంలో అవి వెలుగుతాయా? 13, 14 తేదీ- రెండు రోజులూ జిల్లాలో చాలా ప్రాంతం కటిక చీకటయింది; ఆ తర్వాతకూడా చాలా ప్రాంతానికి కరెంటు సరఫరా జరగలేదు, మొత్తం 774 గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గిందట. అప్పటినుంచే గ్రామాలలో విద్యుత్ పునరుద్ధరణ జరుగుతూంది; ఇప్పటికి 400 గ్రామాలలో పూర్తయిందట. ఇంకా కొన్ని వారాలకుగాని తక్కిన గ్రామాలుకూడా వెలుగులోనికి రావచ్చు.

ఇకపోతే, రైతుకు కల్గిన నష్టాన్ని ఖరీదుగట్టే షరాబులేరు. అధికారులు గ్రామాలలో సర్వేచేయవచ్చు; ఏపి పంటలు ఎన్ని ఎకరాలలో దెబ్బతిన్నదీ లెక్కలు వేయవచ్చు. కానీ రైతు బాధ అపరిమిత అంచనా. ఈ తుఫాను తీవ్రతలో రైతు ఇదివరకెన్నడూ ఎరుగనంతగా నష్టపోయాడు. నలిగిపోయాడు. మొత్తం జిల్లా ఆర్థిక పరిస్థితే అస్తవ్యస్తమైపోయింది: గోరుచుట్టుమీద రోకటిపోటన్నట్లు పామాలి గా

—కావలి 10 వ పేజీలో



"దేశ సేవలో నేను చనిపోయినా అందుకు గర్వపడతాను. నా ప్రతి రక్తపుబొట్టు దేశాభివృద్ధికి, పటిష్టతకు, దేశాన్ని శక్తివంతం చేయుటానికి తప్పక దోహదకారి కాగలదు."

అక్టోబరు 30, 1984

—శ్రీమతి ఇందిరా గాంధీ

# దివి అనుభవం పునరావృతమైంది!

ఆ ప్రాంతంలో మాజీ మంత్రి వర్యులు చేసిన ఈ పర్యటన కూడా రుజువైంది. అంటే ఆయనకు కోపం వస్తుందనుకున్నా, జిల్లాకు ఘోరమైన అవమానం జరిగింది. పర్యటనకు మన మంత్రివర్యుడు ఏమీ కష్టపడ్డనట్టు ఏమీలేదు. ఏమిటంటే ఆ గ్రామంలో ఏమి చేస్తున్నాడాయన? అనేమంటే. హోటల్లో విహరిస్తున్నారని చెప్పారు. రోజుకోసారి మాత్రమే తిరిగేవారు. అనిపిస్తోంది. పర్యటన బాధ్యత, ఎందుకింత వ్యర్థత?

జనార్దనరెడ్డి మంత్రిగారు; కపిలం గారవకర్తవ్యంగా నాయకుడుగా తీసుకోరు, కానీ ఆ శాఖ ఇంత విపత్తులో ప్రజలలో ఒకరిగా ఉన్నారు; వారి కష్ట నష్టాలను విచారిస్తున్నారు, అంతేకాదు, బాధితులకు వ్యక్తిగత సహాయం అందచేస్తున్నారు కూడా. ఏదో ఒకసారి వచ్చి పోవడం కాదు; ఇప్పటికి ఏ నాలుగైదు సార్లు వచ్చారు. వచ్చి ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో కాలక్షేపం చేయకుండా తిరిగి వెళ్తున్నారు. పల్లెలకు వెళ్తున్నారు; ప్రజల్ని పలకరిస్తున్నారు; కష్టాలు వింటున్నారు; వీలైన సహాయం చేస్తున్నారు. ఆపదలో వున్నప్పుడు ఆదుకొన్నవాడు ఆత్మీయుడుగాని, మొహం తప్పించేవాడు కాదు అన్నారు.

సూళ్ళూరుపేట, నాయుడుపేట, వాకాడు, వెంకటగిరి తాలూకాల్లో 28 తేది నుంచి మూడురోజులు చాలా గ్రామాలు తిరిగి జనార్దనరెడ్డి, కారు పర్యటన కాదు, కాలి పర్యటన, ట్రాక్టర్‌లో తిరిగారు. కొన్నిచోట్ల కాలినడకనే ప్రయాణించారట. మళ్ళీ కోస్తున్న వర్షం కురుస్తున్నా తిరుగుతూనే ఉన్నారు. బాధితులకు బియ్యం, గుడ్డలు వగైరా పంచిపెట్టారు కూడా. ముఖ్యంగా వాకాడు పరిసరాలలో గోడు గోడుమంటూ తమ బాధలు చెప్పుకున్నారు.

29 తేది ఉదయం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పత్రికలవారి సమావేశంలో జనార్దనరెడ్డి తన పర్యటనపై లఘు సమీక్ష చేశారు —

ఈ మూడు తాలూకాల పరిస్థితి చూస్తుంటే, దివి భీభత్సం పునరావృతమైందా అనిపిస్తుంది. దివి తాలూకాపై ఉప్పెన కొద్దిగంటలే ఉంది; కానీ ఈ మూడు తాలూకాలను తుఫాను 72 గంటలు పట్టిపీడించింది. విపరీతమైన నష్టం జరిగింది, జిల్లాయంత్రాంగం ముందు జాగ్రత్తలో వల్లప ప్రాంతాల్లో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నిజమే, కానీ సూళ్ళూరుపేట, వాకాడు తూర్పు ప్రాంతాలలో చాలా గ్రామాలనుంచి జనాన్ని తరలించడం జరగలేదు. తుడిరి అనే ఈ గ్రామం వల్లప ప్రాంతంలో ఉంది. అక్కడినుంచి ఎవర్నీ సురక్షిత ప్రాంతా

— తరువాయి 7 వ పేజీలో

## వాకాడు సూళ్ళూరుపేట నాయుడుపేట తుఫాను బాధలపై జనార్దనరెడ్డి లఘు సమీక్ష

# కావలి మునిసిపాలిటీలో ట్రాక్టర్ కొనుగోలు కుంభకోణాలు?

జిల్లా ఇంకా పూర్తిగా తుఫాను భీభత్సవాతావరణంనుంచి తేరుకొనక ముందే, కావలి మునిసిపాలిటీలో మరొక తుఫాను చెలరేగింది. ఈసారి రాజకీయ తుఫానుకాదు, కుంభకోణం తుఫాను; కుంభకోణంవెనుక రాజకీయాలు, రాజకీయాల మాటున కుంభకోణాలు వుంటవనే వుంటాయనుకోండి; అది వేరేవిషయం.

అసలు సంగతేమిటంటే, రు. 40 వేలు ఖరీదుచేసే హిప్పోహల్లర్ అనబడే వెంటనే మునిసిపాలిటీకు చెట్టుకింద పడి మూల్గుతూంది, రు 6 వేలు ఖర్చుపెడితే అది బాగవుతుంది. ఆవిషయం కౌన్సిల్ సమావేశాలలో హెచ్చరించినా ఎవరూ పట్టించుకోకపోగా దానిగ ట్రాక్టర్ల నిరాదాపు రు 16 వేలు తగలేయాల్సి వచ్చింది, ఆ ట్రాక్టర్‌కాక, మరొక మినీ ట్రాక్టర్ కూడా వుంది; అవి రెండు నెలలుగా మూలపడివుంది. వాటి రిపేరు మాట ఎత్తకుండా; కొత్త ట్రాక్టర్ కొనుగోలు చేయటం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే. అని వైస్ చేర్మన్ తదితరులు ప్రకటనలో అన్నారు. మినీ ట్రాక్టర్ కొనుగోలు ప్రస్తావన కౌన్సిల్లో వచ్చినప్పుడు తాము వ్యతిరేకించామని; అందుకు చేర్మన్ ఆగ్రహావందాల్సి అవసరం మాటన్నారని; తాము అందుకు సహించలేక వాకౌట్ చేశామని, ఈ కుంభకోణం విషయం కలెక్టరుకు ఫిర్యాదు చేశామనికూడా రామచంద్రారెడ్డి ప్రకటించారు.

ఇట్లావుండగా, చేర్మన్, ఆయన మద్దతుదారులు ఎనిమిదిమంది మరొక ప్రకటనచేస్తూ, ఈ అవినీతి ఆరోపణలు రుజువుచేస్తే, తాము రాజీనామా చేయగలమని అన్నారు, చేర్మన్ ఉదయభాస్కర్ కూడా, ఇందులో లాభాపేక్ష ఏమీలేదని; ట్రాక్టర్ కంపెనీకి అడ్వాన్సుగా దమ్మిడీ కూడా ఇవ్వలేదని; కౌన్సిల్‌లో కొందరు సభ్యులు వ్యతిరేకించారుగనుక తీర్మానం రద్దు చేశామని ఒక ప్రకటన యిచ్చారు. కమీషనర్ వి. జి. వి. ప్రసాద్ కూడా కూడా ఈ ఆరోపణల్ని ఖండించారు.

## జిల్లావార్తలు

మినీ ట్రాక్టరు కొనుగోలులో చేర్మన్ శ్రీ ఉదయభాస్కర్, కమీషనర్ శ్రీ ప్రసాద్ కుమ్మక్కయి, గోల్మాల్ చేశారని; 16 తేది మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో కొనుగోలు ప్రతిపాదన పెట్టారని వైస్ చేర్మన్ శ్రీ రామచంద్రారెడ్డి, తొమ్మిదిమంది కౌన్సిలర్లు ఒక ప్రకటనచేశారు. రు. 40 వేలు విలువచేసే పెస్తున్న కొనుగోలు చేసేటప్పుడు, పత్రికల్లో ప్రకటన ద్వారా టెండర్లు పిలవడం తక్కువ టెండరుకు ఆర్డరు యివ్వడంవంటి సంప్రదాయాల్ని తుంగలోతొక్కి, కొటేషన్ల ద్వారా కొనుగోలు చేయడంలో కుంభకోణం ఉందని వారి ఆరోపణ. కొటేషన్లు, కడప, నెల్లూరు ఏజెన్సీలనుంచి తెప్పించారట; కౌన్సిల్‌కు తెలియచేయకుండా నెల్లూరుఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకొన్నారట.

ఒక ట్రాక్టరు చెకిరోయి దాదాపు 11

మొత్తంమీద యానాదిరెడ్డిగారి అదుపు ఆజ్ఞలలో మెలిగే కౌన్సిల్‌లో ముసలం పుట్టినట్లయింది; ఆయనకు దిక్కుతోచని స్థితి కల్పించినట్లయింది, ఒక మహిళా

— తరువాయి 12 వ పేజీలో


## ప్రకటన

నెల్లూరు టవును. ట్రంకురోడ్డు కావుకస్తుతు పొర్లెం పుల్లయ్య కుమారుడు, పీ రాస్వామి. అనువాతు నెల్లూరు రామమ్మ వగైరాల వద్ద, తేది 16-4-67 విక్రయపత్రము దాఖలా, పట్టా నెం. 886. సర్వే నెం. 842/I A. 10 ఎకరముల 84 సెంట్లున్ను. సర్వే నెం. 842/I B. 11 ఎకరముల 81 సెంట్లున్ను. మరియు సర్వే నెం 842/2. 4 ఎకరముల 84 సెంట్లున్ను కుల్ల 26 ఎకరములు 80 సెంట్లున్ను. పీరన్న-కనుపూరు గ్రామములో ఉండు భూమిని State Bank of Hyderabad వారికి, Deposit of Title Deeds క్రింద తనఖాకు అంగీకరించినారు.

తాను తేది 16.4.67 విక్రయించుకున్న అసలు విక్రయ పత్రము పోయినట్లు చెప్పుతున్నారు.

పదరు భూములపైన State Bank of Hyderabad వారికి, Deposit of Title Deeds క్రింద అప్పు యివ్వుటకు, ఎవరికైన ఆక్షేపణలు ఉన్నయెడల అట్టి ఆక్షేపణలను ఈ ప్రకటన చేసిన వారము దినముల లోపల ఈ క్రిందివారికి తెలుపగోరుచున్నాము.

మేనేజరు
స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు
ఉస్మాన్‌సాహెబ్ పేట-నెల్లూరు.

నెల్లూరు
27-11-84



ప్రతీ జనన/మరణాన్ని రిజిస్టరు చేయించాలి

ఇది మీకు సహాయకారి కాగలదు
స్కూళ్ళలో ప్రవేశం
డ్రైవింగ్ లైసెన్సు పొందడం
పాస్‌పోర్టు పొందడం
ఉద్యోగం సంపాదించుకోవడం
ఓటు హక్కు
ఇన్సూరెన్సు పాలసీని తీసుకోవడం
వంటి విషయాలలో జనన ప్రమాణ పత్రం
వయస్సును ధృవపరుస్తుంది.
ఆస్తిని వారసత్వంగా పొందడానికి
ఇన్సూరెన్సు డబ్బును లభ్యం చేసుకోవడానికి
ఆస్తికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి
మరణ ప్రమాణ పత్రం అవసరం
దేశానికి కూడా ఇది ఉపయోగకరమే
ఆరోగ్య సదుపాయాలను అధికం చేయడానికి
ప్రజలకు ఉత్తమ జీవనాన్ని కల్పించడానికి
అవసరమైన భవిష్యత్ప్రణాళికలను
రూపొందించడానికి మౌలిక సమాచారాన్ని
జనన/మరణాల రిజిస్ట్రేషన్ సమకూరుస్తుంది.
1969, జనన, మరణాల చట్టం క్రిందుగా
రిజిస్ట్రేషను చేయించడం తప్పనిసరి కూడా.

జనన, మరణాల రిజిస్ట్రేషన్‌ను సకాలంలో చేయించి, ఉచితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను పొందండి. ఆలస్యంగానైనా, రిజిస్ట్రేషన్ చేయించడం అనుమతింపబడుతుంది.

రిజిస్ట్రార్ జనరల్, ఇండియా

# ప్రభుత్వ విఫలత: జనార్దనరెడ్డి విమర్శ

నికి లేక్కపోవడంవల్ల చాలానష్టం జరిగింది. ఈ ఉపానికరకు కారణం ఏమిటి, కారకులెవరు విచారణ జరపాలి.

[illegible]

అన్నారు జనార్దనరెడ్డి.

[illegible]

దివి అనుభవం

(6వ పేజీ తరువాయి)

[illegible]

# నాదెండ్లకు రాజీవ్ హామీ?

[illegible]


హైదరాబాదులేఖ

(మొదటిపేజీ తరువాయి)

[illegible]

శ్రద్ధాంజలి

శ్రీ పోలు బాబూరావు
పదకొండవ వర్ధంతి
సందర్భంలో వారి
పవిత్రాత్మకు
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము



వి. కృష్ణారావు
మరియు కుటుంబ సభ్యులు

## ఉత్తరక్రియలు



మా తల్లి

**పులిం రంగమ్మగారు**

22-11-84 తేది గురువారం స్వర్గస్తులైనారు.
వారి పెద్దకర్మ
10-12-84 తేది సోమవారం ఉదయం కోవూరుతాలూకా
తాటాకులదిన్నె అగ్రహారంగ్రామంలో జరుగును.

కుమారులు పులిం భాస్కరరెడ్డి — పులిం దశరథరామిరెడ్డి

## స్మృత్యంజలి



అమరజీవి

**కూరపాటి రామచంద్రారెడ్డిగారు**
M. A., B. L.,
తిప్పరాజువారివీధి, నెల్లూరు

పరమపదించి తొమ్మిది సంవత్సరాలు
వారి తొమ్మిదవ వార్షిక సంస్మరణ దినం
డిసెంబరు 6వ తేది

[illegible]

సోదరి : డాక్టర్ కె. రాజమ్మ, M. D., D. C. H.
[illegible]
23/12 [illegible]



బెజవాడ పాపిరెడ్డి
(ఒంగోలు తె. దే.)



పుచ్చలపల్లి పెంచలయ్య
(నెల్లూరు తె. దే.)

# పార్లమెంటు ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

కలెక్టరు ఆఫీసుకు ఊరేగింపుగా వచ్చారు. అత్యాహ్లాదకరమైన దృశ్యం అది. ఓరేపల్లి ఇంతకాలంగా కూడబెట్టుకున్న మంచితనమే ఆయన అభ్యర్థిత్వం పట్ల ప్రియత్వంకావడానికి కారణం. ఎలక్షన్ ఫలితాన్ని గూర్చి చెప్పడానికి ఓట్ల లెక్కింపు వరకు వేచి వుండనవసరం లేదు; ఓరేపల్లి అఖండవిజయాన్ని గూర్చి ఈరోజే వ్రాసిపెట్టొచ్చు.

స్వర్గీయ కామాక్షయ్యగారి కుమారుడు డాక్టర్ ప్రభాకర్ అభ్యర్థిత్వానికికూడా గట్టి ప్రయత్నమే జరిగింది. ఆనం వెంకటరెడ్డి, నెల్లూరు రామచంద్రా రెడ్డి, జి. సుందరరామయ్య అందరు ఉంటా తమవంతుకృషి చాలా జరిపారట. కామాక్షయ్య మరణానంతరం ఉపఎన్నికల అభ్యర్థిగా ప్రభాకర్‌ను ప్రయత్నించకుండా, ఇప్పుడు రంగంలోకి ఎందుకు దిగవలసివచ్చిందో అర్థంకావడంలేదు. ఆనాటి వాతావరణము, అవంవారి రాజకీయాలు అను కూలంగాదు; ఈనాడు అన్నీ అనుకూలంగా వున్నాయి. అంతేనా! నెల్లూరు శేషారెడ్డిగారి కుమారుడు డాక్టర్ వెంకటరెడ్డికికూడా ఒక సిఫారసులేఖ ఇచ్చారని తెలిసింది. సుందరరామయ్య ఢిల్లీ పోయింది వేరేపనిమీదే వుంటుంది.

అభ్యర్థిత్వ అధ్యాయం ముగిసింది. ఓరేపల్లికి కాంగ్రెస్‌కు దూరంగాతొలగిన మిత్రుల సహాయసహకారాలుండవచ్చు. చూడాలి.

తెలుగుదేశంఅభ్యర్థి ప్రస్తుత ఎం.పి. శ్రీ పుచ్చలపల్లి పెంచలయ్య. పెంచలయ్య సౌమ్యులే; కాని తెలుగుదేశమయినా, ఎందువల్లనో ప్రజలదృష్టిలో పడలేదు.

○ ○ ○

శ్రీ పనం పెంచలయ్య పుట్టు పేదగుండాడా! చిప్పలపేడుగండాడా! యువకుడు, విద్యాధికుడు, చైతన్యవంతుడు, కార్యసాధకుడు, కష్టపడి పనిచేసే వ్యక్తి. అన్ని అర్హతలూ వున్నాయి. పెంచలయ్య నెల్లూరీయుడనేకాని, తిరుపతి ప్రాంతానికి పాతబడిపోయారు. ఆ నియోజకవర్గం సమస్య లు తీసుకొని నిరంతరం పనిచేశాడు. పాదరసంవలె చురుకుగాను చైతన్యంగా ఎదిరించాడు. ఈవిధంగా పెంచలయ్య ప్రజాభిమానాన్ని చూరగొన్నాడు. ఆయన గెలుపుకు ఢోకాలేదు.

ఇక్కడ తెలుగుదేశం పక్షంగా శ్రీ చింతా మోహన్ పోటీచేస్తున్నారు.

— —

# జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

కొప్పెంరు ఒకటి అప్పుడేయుండలేదు. ఇటు కమ్యూనిస్టుల్లోనూ వేర్వారు చేసింటున్నారు.

యానాదిరెడ్డి వర్గానికిచెందిన కౌన్సిలర్లలో చాలాకాలంగా ఉన్న తగాదాలు ఈ విధంగా బయటపడి, ఒకరిమీదఒకరు దుమ్మెత్తిపోసుకోవడమేకాదు; ఒకరి నొకరు కిందికిలాగాలనే ప్రయత్నంకూడా ప్రారంభమైంది. వైస్ చేర్మెన్ రామచంద్రారెడ్డి మీద అవిశ్వాస ప్రయత్నాలు జరుగుతున్నాయట. మరి అవిఎంతదాకా వస్తాయో ఏ విధంగా పరిణమిస్తాయో వేచిచూడాలి.

## పాములూరు వైద్యశిబిరం

పాములూరు లయన్స్‌క్లబ్ వారు 18 తేది ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. నెల్లూరు ఇ.ఎన్.టి స్పెషలిస్టు డాక్టర్ కె. రవీంద్రనాథ్‌రెడ్డి చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన వ్యాధులను; చర్మవ్యాధుల స్పెషలిస్టు డాక్టర్ పి. భాస్కరరావు చర్మవ్యాధులను పరీక్షించారు; సుమారు 600 మంది రోగులను పరీక్షించి, పేదలకు ఉచితంగా మందులిచ్చారు. ప్రాజెక్టు ఛేర్మన్ డాక్టర్ .స్. ఎ. రహీం ఆధ్వర్యాన ఈ శిబిరం జరిగింది.

తర్వాత శ్రీ ఎం. వి. రమణయ్య అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ రవీంద్రనాథరెడ్డి మాట్లాడుతూ, చెవుడు వచ్చినవారికి ప్లాస్టిక్ సర్జరీ చేయవచ్చునని; స్వచ్ఛంద సేవాసంస్థలద్వారా పక్షవాతరోగులకు తక్కువఖర్చుతో ఆపరేషన్ చేయగలమని అన్నారు.

## గుండవోలు సర్పంచ్ తొలగింపు

రాపూరుసమితి గుండవోలు సర్పంచ్ పి. లక్ష్మీనరసారెడ్డి పంచాయితీ నిధులు రు 17460 లు దుర్వినియోగం చేశాడనే ఆరోపణమీద ఆయన్ను పదవినుంచి తొలగిస్తూ కలెక్టరు కుమారి సుజాతారావు గారు ఉత్తర్వు జారీచేశారు. ఉపసర్పంచ్ శ్రీ బొమ్మిరెడ్డి జనార్ధనరెడ్డికి ఛార్జి అప్పగించాల్సిందిగాకూడా ఆమె ఉత్తర్వులో పేర్కొన్నారు.

పంచాయితీ రికార్డులు రెండేళ్ళుగా తనిఖీ కాలేదట. రికార్డులు అధికారులకు చూపకుండా, కావాలని సర్పంచ్ దాటవేస్తున్నాడట. 1981 జూలైనుంచి 1982 ఏప్రెల్‌దాకా సర్పంచ్ రు 17460 డ్రా చేశాడని; వాటికి సరైన లెక్కలు చూపడంలేదని కాబట్టి అవి దుర్వినియోగం అయివుండవచ్చునని కలెక్టరు ఉత్తర్వులో పేర్కొన్నారు.

గుండవోలు రాపూరు ఎం.ఎల్.ఎ (ఇప్పుడు మాజీ అనుకోండి) శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి స్వగ్రామం ఆయన సర్పంచ్‌ని వెనకేసుకరావడమేకాక, కలెక్టరు ఉత్తర్వుమీద స్టే తెప్పించి యిస్తానవికూడా అభయహస్తం యిచ్చారట. సర్పంచ్ పాలనలో గ్రామం అధ్వాన్నమైపోయిందని; వీధి దీపాలు వెలగడంలేదని; బ్యాంకులో పైకం వచ్చేదికూడా తెలియదని హరిజనవాడ అంధకారంగావుందని ఉపసర్పంచ్ ఆరోపిస్తున్నారు.

## దాగణం ఫిర్యాదు

రాపూరు తాలూకా దాగణం రాజపాళెం పాతగాం అధ్వాన్నంగా వుందని శ్రీ ముప్పాళ్ళ వరదరాజు ఫిర్యాదు చేస్తున్నారు ఇద్దరు టీచర్లుంటే, ఒకర్ని ఐకలిచేశారట. ఇప్పుడు ఒక్కాయన 80 మంది పిల్లకాయలకు చెప్పలేక అవస్థ పడుతున్నారట.

దాగణం రాజపాళెం రోడ్డు ను గురించి, నకవేరాలుగారు ఎప్పుడూ వాపోతుంటారు. కాని దాన్ని బాగు చేయించే దిక్కు వున్నట్టులేదు.

## ఈదూరు సన్మానం

1977లో రిటైరైన హెడ్మాష్టరు శ్రీ ఆర్. మంగపతిరావును మొన్న 20 తేదిన ఈదూరు జి. వ. హైస్కూలు ఘనంగా సత్కరించింది. హెడ్మాష్టర్ శ్రీ ఎస్. దేవీప్రసాద్ అధ్యక్షించారు ఉపాధ్యాయులు దుశ్శాలువాతోను, విద్యార్థులు అర్థనూటపదహార్లతోను సన్మానించారు.

---

# ● శ్రద్ధాంజలి



## రామకృష్ణ ఎలక్ట్రికల్స్, రామకృష్ణ ఎలక్ట్రానిక్స్

సంస్థాపకులు

పూజ్యులు మా తండ్రి

# ప్రత్తి యెతిరాజులు శెట్టిగారు

**18-11-84** తేది ఆదివారం స్వర్గస్తులైనారు.

## వారి ఉత్తరక్రియలు

**2-12-84** తేది ఆదివారం శిలోద్వాసన

**3-12-84** తేది సోమవారం సపిండీకరణం

**4-12-84** తేది మంగళవారం వైకుంఠ సమారాధన

నెల్లూరు సంతపేటలోని మా స్వగృహమున జరుగును.

వారికి మా ప్రగాఢ శ్రద్ధాంజలి

కుమారులు : ప్రత్తి ఆనందకృష్ణ, ప్రత్తి రామకృష్ణ

EDITED, PRINTED & PUBLISHED BY N. SREE RAMAMURTHY AT THE ZAMIN RYOT PRESS, THIPPARAJUVARI STREET, NELLORE (A. P.)